ప్రజాశక్తి

సోమవారం 22 సెప్టెంబర్ 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వెంటాడుతున్న ముంపు

కొనసాగుతున్న వర్షంతో అల్లాడుతున్న ప్రజలు

సత్తెనపల్లి సుందరయ్య నగర్‌లో ఇళ్లల్లోకి వర్షం నీళ్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆదివారం పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకు వర్షం కొనసాగింది. అవసరానికి మించి అధిక వర్షాలు కురవడం వల్ల పల్లెల్లో పొలాలు నీట మునిగి పైర్లు దెబ్బతింటున్నాయి. డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక పొలాలు ముంపునకు గురవుతుండగా గుంటూరు నగరంలోని పలు ప్రాంతాలు తరచూ నీట మునగుతున్నాయి. చిన్న పాటి వర్షాలకు గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం నీరు గంటలతరబడి నిలబడిపోయి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆదివారం రెండు జిల్లాల పరిధిలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.పల్నాడు జిల్లాలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అలాగే పొలాల్లో కూడా ఎక్కువ రోజులు వర్షం పడితే నీరు బయటకు పోయే అవకాశం లేక పైర్లు నీట మునిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలతో రహదారులు దెబ్బతింటున్నాయి. చప్టాలపై నీరు నిలిచిరాకపోకలు అంతరాయం కల్గుతుంది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ఈ వాగుల ఉధృతి పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. మరో వైపు నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద ఉధృతి పెరిగింది. నాగార్జున సాగర్‌కు ఎగువ

2 లో

గుంటూరులో

శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు నమోదు అయిన వర్షపాతం (మిల్లీ మీటర్లలో)

మండలం	వర్షపాతం	మండలం	వర్షపాతం
కారంపూడి	82.2	తాడేపల్లి	49.6
గుంటూరు పశ్చిమ	74.2	సత్తెనపల్లి	45.6
పిడుగురాళ్ల	73.6	తుళ్లూరు	44.6
రెంటచింతల	68.2	గుంటూరు తూర్పు	40.2
నరసరావుపేట	62.6	మంగళగిరి	38.2
మాచవరం	60.8	పెదకాకాని	29.2
దుగ్గిరాల	57.8	ప్రత్తిపాడు	20.0
		తాడికొండ	19.0

అతిసారపై 33 బృందాలతో ఇంటింటి సర్వే : దుకాణాలపై ఆరోగ్య శాఖ అధికారుల దాడులు

2 లో

అచ్చంపేట ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

వైద్యం అందక కార్పెంటర్ మృతి

ఆసుపత్రి వద్ద మృతదేహంతో బంధువుల ఆందోళన

విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యునిపై సస్పెన్షన్ వేటు

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి -అచ్చంపేట, పల్నాడు జిల్లా

వైద్యుని నిర్లక్ష్యంతో వైద్యం అందక అచ్చంపేట గ్రామానికి చెందిన కార్పెంటర్ షేక్ నాగులు మీరా (38) మతి చెందాడని, బంధువులు మృతదేహంతో ప్రభుత్వ వైద్యశాల ఎదురు రోడ్డుపై ధర్నా చేశారు. మృతుని కుమారుడు బాల సైదా తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం తన తండ్రి కార్పెంటర్ పనికి వెళ్లారని 9 గంటల సమయంలో నోటి నుండి నురుగు కక్కుతూ పడిపోవడంతో వెంటనే ప్రభుత్వ వైద్యశాల వద్దకు తీసుకు వచ్చామన్నారు. ఆ సమయంలో హాస్పిటల్ వద్ద స్టాఫ్ నర్స్ వైద్యశాలలోనికి రానివ్వకుండా బయటే ఉంచి కనీసం ప్రాథమిక చికిత్స చేయకుండా అంబులెన్స్‌లో సత్తనపల్లి వెళ్లాలని చెప్పిందన్నారు. అంత సమయం లేకపోవడంతో ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లేసరికి అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడం అవసరమైన సమయంలో వైద్యం అందించకపోవడంతో తన తండ్రి మతి చెందాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆగ్రహించిన బంధువులు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నాగుల మేరా మతి చెందాడని ధర్నా చేపట్టారు. మతుని కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్టాఫ్ నర్స్ దుద్దల శేషమ్మను వివరణ అడుగగా నాగులు మీరాను హాస్పటల్‌కు

2లో

మాట్లాడుతున్న ఆండ్ర మాల్యాద్రి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- 25న విజయవాడలో ధర్నాను జయప్రయదం చేయండి
- కెవిపిఎస్ రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితుల రక్షణకు ఈనెల 25వ తేదీ విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రౌండ్‌టేబుల్ సమాశం పిలుపునిచ్చింది. ఆదివారం బ్రాడీటలోని సంఘ కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావు, అడ్వకేట్ శిఖా సురేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. దళితులు, బహుజనులపై అత్యాచారాలు, అట్రాసిటీ ఘటనలు పెరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అనేక కేసులలో నిందితుల్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కొన్నిసార్లు బాధితులపైనే కేసులు పెడుతున్నారన్నారు. అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితులకు రావాల్సిన ఆర్థిక సాయం విడుదల చేయట్లేదన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

2 లో

గురజాడ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

గురజాడ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహాకవి గురజాడ అప్పారావు సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని జాషువా విజ్ఞాన కేంద్రం(జెవికె) మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. ఆదివారం బ్రాడిపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గురజాడ తన జీవితాంతం మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలు, మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని, కన్యాశుల్కం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ వంటి చారిత్రాత్మక నాటకాలు రాసి, సమాజానికి అందించారన్నారు. బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా, యువకుల్లో దేశ భక్తిని, సామాజిక చైతన్యం పెంపొందించే రచనలు చేశారన్నారు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటారన్నారు. గురజాడ జయంతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కవులు, కళాకారులకు పురస్కారాలు అందించాలని, పాఠశాలలు, కళాశాలల్లో గురజాడ దేశభక్తి గేయాలను ప్రతి రోజు పాడించాలని, పాఠ్యపుస్తకాలపై దేశభక్తి గేయాలను ముద్రించాలని కోరారు. రచయితల సంఘం జిల్లా నాయకులు

2 లో

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తదితరులు

25న గుంటూరులో యుటిఎఫ్ రణభేరి సభ

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ సెప్టెంబర్ 15 నుండి 19 వరకూ నిర్వహించిన రణభేరి జాతా ముగింపు సందర్భంగా ఈనెల 25న గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో రాష్ట్ర స్థాయి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో రణభేరి సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల విద్య, ఆర్థిక సమస్యలపై నిర్వహించిన రణభేరి జాతాలకు ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, అపూర్వ స్వాగతం పలికారన్నారు. రణభేరి సభలో 26 జిల్లాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగ విధానాలపై అసంతృప్తితో ఉన్నారని ఆన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా డిఎ గానీ, ఐఆర్‌గానీ ఇవ్వలేదన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ రణభేరి సభలో జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందు, జి.వెంకటేశ్వరరావు, ఎండి.షకీలా బేగం, కె.రంగారావు ఆడిట్ కమిటీ సభ్యులు ఎం. కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సేవ పథకంతో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆటో డ్రైవర్లకు సేవ పథకంతో ఆర్థిక భరోసా కలుగుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తుందన్నారు. ఆటో డ్రైవర్లకు సేవ పథకం గురించి వివరించారు. "కూటమి ప్రభుత్వం ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఆర్థిక భద్రత కోసం వాహన మిత్ర పథకాన్ని పేరు మార్చి ఆటో డ్రైవర్లకు సేవ పథకం పేరుతో పునరుద్ధరించిందన్నారు. ఈ పథకం కింద, అర్హత గల డ్రైవర్లకు ఏడాదికి రూ 15 వేలు డిబిటి విధానంలో నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుందన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి నిధులు విడుదల అవుతాయన్నారు.ఇప్పటికే దరఖాస్తులు పరిశీలన నేటికి (22) పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

4కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు శ్యామలనగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి స్థానిక పట్టాభిపురం పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పట్టాభిపురం సీఐ కే వెంకటేశ్వర్లు ఆదివారం మీడియాకు వివరించారు.గుంటూరు లో వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నరవీంద్ర కుమార్ , ధరంవీర్ షేక్ మొహమ్మద్ అనే ముగ్గురు వ్యక్తులు ఒక లగేజ్ బ్యాగ్ తో ఉండి, పోలీసులను చూసి పారిపోవుచుండగా పోలీసులు ముగ్గురిని పట్టుకొని, వారి వద్ద ఉన్న బ్యాగ్ లో పరిశీలించి చూడగా గంజాయి ప్యాకేట్స్ ఉన్నాయి. మధ్యవర్తుల సమక్షములో సి. ఐ .వెంకటేశ్వర్లు విచారించగా రవీంద్ర కుమార్ మిర్చి యార్డ్ వద్ద కూలి పనులు చేసుకుంటూ జీవిస్తూ ఉండి, తనకు గల అవసరాలకు గంజాయి అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో తన భార్య రాణి దేవి తో బీహార్ రాష్ట్రం నుండి గంజాయి తెప్పించి గుంటూరు పరిసర ప్రాంతాలలో గంజాయి సేవించే వారికి అమ్మి డబ్బులు సంపాదించుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం తన భార్య రాణి దేవి తో నాలుగు కిలోల గంజాయి తీసుకురాగా ఆదివారం ధరంవీర్, షేక్ మొహమ్మద్ లకు అమ్మి డబ్బులు తీసుకుంటూ ఉండగా పట్టుకుని, వారి వద్ద నుండి 4 కిలోల 10 గ్రాముల గంజాయి రూ.400లు స్వాధీన పరచుకుని, నిందితులను అరెస్టు చేసినట్టు సిఐ తెలిపారు.

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల :

మాచర్ల నియోజకవర్గ వెన్నుదన్నుగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు శనివారం మాచర్ల పర్యటనలో భాగంగా నియోజకవర్గానికి కుప్పం తో సమానంగా నిధులు కేటాయించి, వరాల జల్లులు కురిపించారని జూలకంటి వెల్లడించారు. కూటమి ప్రభుత్వ హయంలో నియోజకవర్గం ఎన్నడూ చూడని అభివద్ధిని చూస్తోందని, ప్రజలు గతంలో ఎప్పుడూ అందుకోని సంక్షేమాన్ని అందుకుంటున్నారని వివరించారు. వరికపూడిశెలకు ప్రాజెక్ట్ మొదటి ఫేజ్ నిర్మాణానికి నిధులు రూ. 340.26 కోట్లు కేటాయించడం, అలానే జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ తాగునీటికి నిధులు రూ. 900 కోట్లు, అమత్ స్కీం ద్వారా మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకు నిధులు రూ. 140 కోట్లు, మాచర్ల మున్సిపాలిటీ అభివద్ధికి నిధులు రూ. 50 కోట్లు కేటాయింపులు జరపడంపై ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అలానే నియోజకవర్గానికి 100 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం చూస్తుంటే చంద్రబాబుకు ఈ ప్రాంత అభివద్ధికి ఏ స్థాయిలో నిబద్ధతతో కట్టుబడి ఉన్నారో అర్థమవుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలకు ఎమ్మెల్యే జూలకంటి ధన్యవాదాలు తెలిపారు.

వైద్యం అందక కార్పెంటర్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చేసరికి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందించానని వెంటనే హాస్పటల్లో ఉన్న 108 అంబులెన్స్ ద్వారా సత్తెనపల్లి తీసుకెళ్లమని చెప్పినట్లు ఆమె తెలిపింది. అనంతరం బాధితుల తరపున కొందరు కుల పెద్దలు అక్కడకు చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామంటూ హామీ ఇవ్వడంతో మతదేహాన్ని తీసుకొని ఇంటికి వెళ్లారు.

వైద్యునిపై సస్పెన్షన్ వేటు

విధులకు సమయానికి హాజరు కాకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ కతిక శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం అస్వస్థతకు గురైన కార్పెంటర్ షేక్.నాగుల్ మీరా ను ప్రాథమిక చికిత్స నిమిత్తం పిహెచ్.సి కుటుంబ సభ్యులు తరలించగా డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో స్టాఫ్ నర్స్ సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. సత్తెనపల్లి లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి నాగుల్ మీరా మతి చెందారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరై ఉంటే ప్రాణ నష్టం జరిగేది కాదని కుటుంబ సభ్యులు ఆగ్రహంతో హాస్పిటల్ ఎదుట భైఠాయించి నిరసన తెలిపారు. దీనిపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి విచారణ జరిపి నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించగా జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాల్సి ఉండగా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. ఐదెకరాల పొలం, ఇంటి నిర్మాణం వంటివి ఊసే లేదన్నారు. ఇటీవల గుంటూరు సహా, రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగాయన్నారు. బాధితులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు వెంటనే కేసు నమోదు చేయట్లేదని, ఆలస్యం చేయటం, ఎఫ్ఐఆర్ బలహీనంగా నమోదు చేయటం వల్ల బాధితులకు న్యాయం జరగట్లేదన్నారు. నిందితులకు రాజకీయ నాయకుల అండతో కేసులను నీరు గార్చుతున్నారన్నారు. ప్రభుత్వం అట్రాసిటీ కేసుల పట్ల కఠినంగా వ్యవహరించకపోవటం వల్ల దళితులపై దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బాధితులకు అందాల్సిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల కోసం అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తామని చెప్పారు. విజయవాడలో జరిగే ధర్నాకు బాధితులు, దళిత సంఘాలు, పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కమలాకర్, విసికె పార్టీ మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధర, జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, బహుజన డెమోక్రటిక్ పార్టీ ప్రెసిడెంట్ సిహెచ్ డేనిస్‌రాయ్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ, అడ్వకేట్ కోటేశ్వరరావు, డిబిఎఫ్ నాయకులు బి.సునీల్‌కుమార్, జైభీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు కే పద్మ, కెవిపిఎస్ నాయకులు ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

(మొదటి పేజీ తరువాయి)

సుభాని మాట్లాడుతూ నేటి సామాజిక పరిస్థితుల్లో గురజాడ సాహిత్యాన్ని విస్తతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళు దాటినా నేటికీ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతూనే ఉందన్నారు. జెవికె కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎన్.భావన్నా రాయణ మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విస్తతంగా అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్ళడం ద్వారా గురజాడ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అద్యక్షరాలు పద్మ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఎ.చిష్టీ, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వై.కష్ణకాంత్, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్. కిరణ్, కె.పి.పి.యస్ జిల్లా అద్యక్షకార్యదర్శులు వై.కమాలాకర్, జె.నవీన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న ముంపు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 2.45 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.42 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల జలాశయానికి 3.42 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 3.63 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి 2.51 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. గుంటూరులో కొనసాగుతున్న ముంపు నగరంలో అతి భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలు, కాలనీలు ముంపునకు గురై నగర వాసులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. గుంటూరులో సైడ్ కాల్వలు, డ్రైన్లు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటం, డ్రైన్లపై ర్యాంపులు ఏర్పాటు చేస్తుండంతో వర్షం నీరు కాల్వల్లోకి పోకుండా రోడ్డుపై నుంచి ఎటుబడితే అటుపోయి ఇళ్లలోకి, దుకాణాల్లోకి చేరి ముంపు సమస్య ఏర్పడుతుంది. గుంటూరు నగరంలో పల్లపు ప్రాంతాలు అధికంగా ఉండటం, కొత్తగా ఏర్పడిన కాలనీల్లో డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం, మెరుగైన ప్రాంతాల్లో కూడా డ్రైనేజి వ్యవస్థ అస్తవస్తంగా మారడం వల్ల చిన్నపాటివర్షంకు ముంపు సమస్య వెంటాడుతుంది. అవసరానికి మించి రికార్డులో స్థాయిలో గుంటూరులో కురిసిన వర్షం వల్ల రహదారులపై వర్షం నీరు, మురుగునీరు కలిసి ప్రవహించడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

క్లోరిన్ శాంపిల్స్ సేకరిస్తున్న సిబ్బంది

అతిసారపై ఇంటింటి సర్వే

దుకాణాలపై ఆరోగ్య శాఖ అధికారుల దాడులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అతిసార లక్షణాలు కనిపించిన ప్రాంతాల్లో 33 బృందాలతో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వ్యాధి లక్షణాల గల వారిని గుర్తించి వారిని ఆస్పత్రులకు పంపుతున్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రితో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లలలో అతిసార రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. గుంటూరులో 16వ తేదీ నుండి ఇప్పటి వరకు 80 కేసులు నమోదు అయ్యాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇప్పటి వరకు 80 మంది చికిత్స నిమిత్తం చేరగా వారిలో అత్యవసర వార్డు నుండి సాధారణ వార్డులకు 13 మందిని మార్చడం జరిగిందని, 11 మందిని డిశ్చార్జ్ చేశారు. అతిసార లక్షణాలుతో చేరిన బాధితుల నివశించే ప్రాంతాలుగా గుర్తించిన వాటిల్లో పాత గుంటూరు, సంగటిగుంట, ఎల్.బి. నగర్ తదితర ప్రాంతాలను రెడ్ జోన్ గా గుర్తించి విస్తృతంగా సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే చేస్తున్న ప్రాంతాల్లో అతిసార లక్షణాలు గల 6 గురుని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యు.పి.హెచ్.సి)లో వైద్య చికిత్స అందించారు. యు.పి.హెచ్.సిలు రేయింబవళ్ళు పనిచేసే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజల్లో విస్తతంగా ప్రచారం చేస్తున్నామని, తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. చేతులు శుభ్రంగా కడగాలని సూచించారు. గ్రామంలో అనారోగ్య లక్షణాలు ఉంటే తక్షణం దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. వ్యాధుల సమాచారం అందించుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 నంబరుతో ఏర్పాటు చేశామని, దానికి సమాచారం అందించవచ్చుని తెలిపారు. నగరపాలక సంస్థలు, పంచాయతీ పరిధుల్లో పారిశుధ్యం పక్కాగా చేపట్టాలని, తాగు నీటిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు ఆమె చెప్పారు. రహదారి ప్రక్కన తినుబండారాలు విక్రయాలను తనిఖీ చేయాలని ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు ఆదివారం వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఏ ప్రాంతం నుండీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు అయినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పరిస్థితులకు అనుగుణంగా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

దుకాణాలపై దాడులు, నీటి శ్యాంపిల్స్ సేకరణ

గుంటూరులో అతిసార లక్షణాలతో రోగుల సంఖ్య గణనీయంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ అధికారులు ఆదివారం పలు ప్రాంతాల్లో దుకాణాలు, హోటళ్లపై దాడులు చేశారు. అపరిశుభ్రంగా ఉన్న పలు దుకాణాలను సీజ్ చేశారు. పలువురికి హెచ్చరికలు జారీ చేశారు. మాంసం, చేపలు విక్రయించే దుకాణాలతోపాటు రోడ్డు పక్కన నిర్వహించే ఇడ్లీ బండ్లు, పానీపూరి తదితర దుకాణాలను వర్షాలు తగ్గే వరకు మూసివేయాలని ఆదేశించారు. అలాగే మినరల్ వాటర్ పేరుతో నీటి విక్రయ కేంద్రాలలో కూడా తనిఖీలు చేసి శ్యాంపిల్స్ తీశారు. ఇంటింటికి తిరిగి నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న తాగునీటిని కూడా శ్యాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపినట్టు నగరకమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

ఎడతెరపి లేని వాన ఆందోళనలో పత్తి రైతులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులో ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. పది రోజుల నుంచి పొలం పనులు సాగటం లేదు. పొలం పనులు రేపు సాగుతాయి అనుకునే సందర్భంలో అదేరోజు రాత్రి వర్షం పడుతోంది. ఆది వారం సాయంత్రం నాలుగు గంటలకు వర్షం ప్రారంభ మైంది. అరగంటలోనే 23మి.మీ. వర్షం కురిసింది. సెప్టెంబర్‌నెలకు 120 మి.మీ. కురవాల్సి ఉండగా ఇప్పటికే 130మి.మీ. కురిసింది. ప్రత్తి గత ఏడాది జూన్ నెలలో సాగు చేసిన వారికి అనుకూలంగా దిగుబడులు వచ్చాయి. గులాబీ రంగు పురుగు వచ్చే సమయానికి ప్రత్తి పంట తొలగించారు. మరలా సెనగ, మొక్క జొన్న పైరులు సాగు చేశారు. దీంతో మిరప వల్ల వచ్చిన నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోగలిగారు. విక్రమంలో ఈ ఏడాది కూడా జూన్‌లో ప్రత్తి సాగు చేశారు. పూత, పిందె, గూడ, కాయదశలో ఉన్నాయి. అధిక వర్షాలు కురుస్తూ

మల్లేడు వాగు వద్ద అధికారుల పర్యవేక్షణ

ఉండటంతో పూత, గూడ, పిందె రాలిపోయే పరిస్థితి ఉంది. చెట్టుకి 20 కాయలు ఉన్నాయి. అవి కూడా కుళ్లిపోయే దశలో ఉన్నా యని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతర్ సాగు చేసుకోవడానికి వర్షం ఆటంకంగా మారింది. కలుపు కూడా తీయలేని పరిస్థితుల్లో ఉంది. ప్రధాన పొలంలో మిరప నాటటానికి కూడా వాతావరణం అనుకూలంగా లేదు. నర్సరీలో నారు ముదిరిపోతుందని రైతులు భయపడుతున్నారు. మిరప సాగు చేయడానికి ఆలస్యం అవుతుందని ఆందోళన చెందుతున్నారు.

మల్లెడు వాగుపై నిలిపివేసిన రాకపోకలు..

ప్రజాశక్తి - వినుకొండ

శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వినుకొండ మండలం ఉమ్మడివరం- పెట్టంబండ మధ్యగల మల్లేడు వాగు పొంగి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంచాయతీ సర్పంచ్ ఆనంద్ ద్వారా సమాచారం తెలుసుకున్న రెవిన్యూ డిప్యూటీ తహశీల్దార్ మురళి, ఆర్ఐ హరికృష్ణ సిబ్బంది కలసి మల్లెడు వాగుని సంద ర్శించారు. వాగు వంతెన పైనుండి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో వినుకొండ నుండి, ప్రకాశం జిల్లా అద్దంకి వైపు వెళ్ళు రాకపోకలు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు వాగు బ్రిడ్జి వద్ద రెండు వైపులా ముళ్ళకంచ అడ్డుగా వేసి నీటి ప్రవాహం తగ్గినంతవరకు వాహన రాకపోకలు నిలిపివేసినట్టు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో మల్లెడు వాగువద్ద జరిగిన ప్రమా దాల దృష్ట్యా రెవెన్యూ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పల్నాడు జిల్లాలో భారీ వర్ష సూచనలు ఉన్నా యని వాతావరణం హెచ్చరిక కేంద్రం జారీ చేసిన సమా చారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సుందరయ్యకాలనీలో...

నీట మునిగిన సుందరయ్య కాలనీ

ప్రజాశక్తి -సత్తెనపల్లి టౌన్

పట్టణంలో ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి కురిసిన వర్షానికి పట్టణం లోని లోతట్టు ప్రాంతమైన సుందరయ్య కాలనీ నీట ము నిగింది. ఒక మోస్తారు కాలనీ లోకి నీళ్ల చేరుకోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వర్షం పడిం దంటే లోతట్టు ప్రాంతా లైన వెంకట పతినగర్, యానాది కాలనీ, సుందరయ్య నగర్లలో

సుందరయ్యకాలనీలో చేరిన వర్షపు నీరు

పొంగిపొర్లుతున్న చంద్రవంక

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి, ఆది వారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలయంయ్యాయి. పట్టణంలోని నెహ్రూనగర్, 13వ వార్డు, సుద్దగుంతల ప్రాంతలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. పట్టణం గుండా ప్రవహించే చంద్రవంక పొంగి పొర్లుతోంది. చంద్రవంక ఎగువన వున్న చెరువులు నిండి అలుగుపారుతున్నాయి. ఆ వరద నీరంతా చంద్ర వంకలో కలవటం, కురస్తున్న వర్షాలతో చంద్రవంక వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మాచర్ల పట్టణం నుండి జమ్మల మడక వెళ్లే రహదారిలో వున్న బ్రిడ్జి, రామాటాకీస్ లైన్ నుండి వినాయకునిగుట్టకు వెళ్ల బ్రిడ్జి, అజాద్ నగర్‌కు వెళ్లే బ్రిడ్జిలపై నుండి చంద్రవంక పారుతోంది.

అజాద్‌నగర్‌కు వెళ్లే బ్రిడ్జిపై నుండి పారుతున్న చంద్రవంక

చంద్రవంక బ్రిడ్జి వద్ద ఎటువంటి ప్రమాదం జరగ కుండా రెవిన్యూ, పోలీసులు రక్షణగా నిలబడ్డారు. ప్రమాద కరంగా రాకపోకలు జరగకుండా చర్యలు చేపట్టారు. తహశీల్దార్ కిరణ్‌కుమార్, సిఐ ప్రభాకర్ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందిని అదేశించారు.

వర్షానికి కూలిన భారీ వటవృక్షం పాక్షికంగా ఆస్తి నష్టం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఉన్న భారీ వటవృక్షం ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి నేల కూలింది. అటవీ శాఖ కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న పురపాలక శాఖ మరుగుదొడ్లపై కొమ్మలు పడడంతో గోడ దెబ్బతింది. ఓవర్ హెడ్ ట్యాంక్ పగిలిపోయింది. ఎన్నో దశాబ్దాలుగా అటవీశాఖ కార్యాలయంలో ఉన్న చెట్టు పలువురు దృష్టిని ఆకర్షిస్తుండేది. పెద్దమాను ఎంతో ఎత్తున ఉండి, ఆచెట్టు అటవీ శాఖ కార్యాలయానికి గుర్తింపుగా ఉండేది. కార్యాలయానికి వచ్చిన వారు ఆ చెట్టు గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లు. ఇప్పుడా వృక్షం నేల కొరిగింది. కూలే సమయంలో ఆ ప్రాంతంలో మను షులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

చంద్రవంక వద్ద విధులు నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసులు

సైకిళ్లు, ఇతర సామాగ్రి అందచేస్తున్న మస్తానయ్య, తదితరులు

సేవా సంస్థల కృషి అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో దయనీయ స్థితిలో ఉన్న పేదలను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి శ్లాఘనీయమని బృందావన గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య అన్నారు. డియస్ కళ్యాణ మందిరం సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 10 స్వచ్ఛంద సంస్థలకు రూ.5 లక్షల విలువైన 50 సైకిళ్లు, పడక మంచాలు, అంధ విద్యార్థులకు ఆడియో, వీడియో రికార్డులు, రీడింగ్, రైటింగ్‌ప్యాట్స్, 256 జిబి పెన్‌డ్రైవ్స్, నోటు పుస్తకాలను దేవస్థానం అధ్యక్షులు మస్తానయ్య, కళ్యాణమందిరం డోగిపర్తి అనంత సాంబశివరావు అందజేశారు. కళ్యాణమందిరం నిర్వాహకులు డోగిపర్తి శివ మోహన్ కళ్యాణ మందిరం ఆదాయంలో 80శాతం సేవలకు వెచ్చించాలనే సంకల్పంతో పదేళ్ళుగా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు కావలసిన సౌకర్యాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివి సాంబ శివరావు, డోగిపర్తి సుబ్బారావు, రామకృష్ణ, ఆలపాటి ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి వారి కోర్టులో, గుంటూరు
GWOP. 1234/2024

Between :
గోరంట్ల చిన అంకమ్మరావు -- పిటీషనరు
ఎదిరి
నిల్ -- రెస్పాండెట్లు

పై నెంబరు పిటీషనులో యీ క్రింది తెల్పిన I.A. 2155/2025న తేది 6-8-2025న శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము amend కాబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి అనగా షెడ్యూలు దాఖలా 173-3/9 చ॥గ॥ స్థలము మరియు House bearing Door నెం 1-68 ఇల్లు మరియు ఖాళీ స్థలమును పిటీషనరు తన కుమారుడయిన గోరంట్ల శబరీనాథ్ పేర ది. 20-3-2017న పెదకాకాని సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంటు నెం. 805/2017న దఖలు దస్తావేజును రిజిష్టరు చేసియున్నాడు. సదరు షెడ్యూలు దాఖలా స్థిరాస్థి మైనరు ఆస్థి అయివున్నది. సదరు ఆస్థిని మైనరు యొక్క అవసరాల నిమిత్తం మైనరు తరపు తండ్రి /పిటీషనరు గార్డియన్ యీ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని అమ్ముకొనుటకు గాను పై కోర్టు వారి అనుజ్ఞ (పర్మిషన్) యివ్వమని పై నంబరున గార్డియన్ ఓ.పి. కోర్టులో దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం యీ జనరల్ నోటీసు ప్రచురించటమైనది. కావున యీ క్రింది తెల్పిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి డోర్ నెం. 1-68 ఇంటితో సహా ఖాళీ స్థలమును యీ పిటీషనరు అమ్ముకొనుటకు ఎవరికైననూ ఆక్షేపణలు వున్న యెడల ది. 6-10-2025వ తేదీ ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షము నందు యీ పిటీషను ను తీర్మానించబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో. వాయిదా ది. 6-10-2025.

Schedude : Guntur District, Pedakakani Sub-Dist area, AgathavarappaduVillage Panchayat area Agathavarappadu Village, D.No. 51, Ac.5-81 centstotal and out of Ac.173-7/9 sq yards House bearing Door No. 1-68 alongwith vacant site bounded by East: Panchayat Bazar 16 Fts South: Propertybelongs to Gorantla Peda Ankamma Rao, 104 Fts. West: Property belongsto Talla Peda Sambaiah 14 Fts., North Property belongs GaviriboinaGangadhara Rao, Gorantla Srinivasa Rao, 104 fts. Within these boundariesan extent of 173.3/9 sq.yards or 144.92 sq. meters. House bearing Door.No.1-68 along with vacant site also.

Shaik Firoz Basha
Peta Prathyusha
Advocate for Petitioner
తెనాలి మరియు గుంటూరు,
సెల్ : 9293052501

చికిత్స పొందుతున్న ప్రతాప్

రోడ్డు ప్రమాదంలో ఆర్‌ఎంపి డాక్టర్‌కు గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండ లం కొత్తపల్లి గ్రామా నికి చెం దిన ఆర్‌ఎంపీ డాక్టర్ కె. ప్రతాప్ మాచర్ల నుండి ద్విచక్ర వాహనంపై కొత్తపల్లి వెళు తుండగా అదుపు తప్పి ద్విచక్ర వాహనం కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆర్టీసీ డిపో దాటాక డాబా హోటల్ సమీపంలో ఈ ప్రమాదం జరి గింది. ప్రతాప్‌ను చికిత్స నిమిత్తం 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టైక్వాండో విద్యార్థులకు బంగారు పతకం

శరణ్యను సత్కరిస్తున్న కళాశాల పాలకవర్గ సభ్యులు

శివ సాయి శ్రీకర్‌ను సత్కరిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల ఇంటర్ విద్యార్థి ముప్పాళ్ల శివసాయి శ్రీకర్ ఈనెల 12 నుండి 14 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియషిప్స్- 2025లో బంగారు, కాంశ్య పతకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మువ్వల సుబ్రహ్మణ్య సుధీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ బాయ్స్ విభాగంలో అండర్ 73కిలోల బరువు క్యాటగిరిలో క్యోరుగి ఈవెంట్‌లో బంగారు పతకం, పూంసే ఈవెంట్‌లో కాంశ్య పతకం సాదించాడన్నారు. ఈనెల 12-14 వరకు అనంతపురం జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ధర్మవరంలో జరిగిన 10వ రాష్ట్ర అంతర జిల్లాల బాలికల బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ లో తమ విద్యార్థిని బి.శరణ్య ప్రతిభ చాటి ఉమ్మడి గుంటూరు జిల్లా టిమ్ ప్రధమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిందని తెలిపారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ, కరస్పాం డెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, వ్యాయామ అధ్యాపకాలు డాక్టర్ యక్కల మధుసూదనరావు, విద్యార్థుల తల్లితండ్రులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీకర్, శరణ్యను అభినందించారు.

నందిగామ చప్టాపై ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న వరదనీరు

భారీ వర్షాలకు సత్తెనపల్లి అతలాకుతలం

కూలిన చెట్లు - చప్టాపై ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న వరదనీరు

వర్షాలకు కూలిన చెట్టు రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారీ వర్షాలకు సత్తెనపల్లి పట్టణం అతలాకుతలమైంది. నందిగామ చప్టాపై ప్రమాదకర స్థాయిలో వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శివారు కాలనీలను వరద నీరు మంచెత్తింది. దీనికితోడు పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం నీరు పోయే మార్గం లేక రోడ్లన్నీ జలమయమయ్యాయి. అమరావతి మేజర్ సమీపంలో ఉన్న భారీ చింత చెట్టు రోడ్డుకు అడ్డంగా పడటంతో గుంటూరు హైదరాబాద్ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు కిలోమీటర్ మేర వాహనాలు ఇరువైపులా బారులు తీరాయి. పట్టణ పోలీసులు చెట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వాగులు వంకలు పొంగిపొర్లు ప్రవహిస్తున్నాయి. దీనికి తోడు వాగులో ఉన్న గుర్రపు డెక్క చప్టాపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుర్రపు చెక్కును తొలగించాలని పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న నాయకులు

బిజెపి ఏజెంట్‌గా ఎన్నికల కమిషనర్

ప్రజాశక్తి - అమరావతి

స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల కమిషనర్ బిజెపి ఏజెంట్‌గా పనిచేస్తున్నారని ప్రజా వేదిక కన్వీనర్ బి.సూరిబాబు అన్నారు. అమరావతి తల్లం బ్రహ్మయ్య అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ బీహార్‌లో ఓట్లు తొలగించడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. 65 లక్షలు ఓట్లు తొలగించగా దాదాపుగా ఉపాధి కోసం బీహార్ ఓటర్స్ వివిధ రాష్ట్రాలకి వలస పోవటం వలన వారి ఓట్లని తొలగించడమే కాకుండా బతికి ఉన్న వారి ఓట్లు కూడా తొలగించటం ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. ముస్లిం మైనార్టీలు, క్రైస్తవులు వలసలు పోయినా ఓట్లు 60 లక్షలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సమాచారం సేకరించి బహిరంగంగా నిరూపిస్తే ఎన్నికల కమిషనర్ సమాధానం చెప్పలేక సందర్భోచిత మాటల్లో దాటవేస్తున్నారని అన్నారు. వలసలు వెళ్లిన వారు ఎన్నికలప్పుడు ఓట్లు వేయటానికి వస్తారని, వారిని కూడా న్యాయస్థానం ముందు వలస ఓటర్లని నిరూపించారని అన్నారు. జనవరిలో బీహార్, బెంగాల్, తమిళనాడు, కేరళ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో బిజెపి ప్రయత్నాలు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజాస్వామ్య, లౌకిక, అభ్యుదయ వాదులు తిప్పి కొట్టాలని కోరారు ఈ సమావేశానికి కె.కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, లక్ష్మణ్, తోకల సూరిబాబు, సయ్యద్ మెహదీన్ వలి, కె.పాములు, ఋషి, మధు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహా సభలో ఆశాలను ఉద్దేశించి మాట్లాడుతున్న కె.ధనలక్ష్మి, మహాసభలో పాల్గొన్న ఆశాలు

ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కనీస వేతనాలు ఇవ్వాలి - యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి

పోరాటాలకు అండగా సిఐటియు : ఎస్.ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

20 ఏళ్లుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల పేదలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సీతా మహాలక్ష్మీ ప్రాంగణంలో ఆదివారం యూనియన్ పల్నాడు జిల్లా 2వ మహాసభ జరిగింది. యూనియన్ నాయకులు చంద్రకళ, రత్న కుమారి, రాజేశ్వరిలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిఐటియు జెండాను యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.చంద్రకళ ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి ఏచూరి సీతారాం, కామ్రేడ్ సీతామహాలక్ష్మీల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ గౌరవ వేతనంతో విశేష సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలే ఆశా వర్కర్లు అని అన్నారు. షుగర్, బీపి, లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ వంటి అనేక రకాల వ్యాధిగ్రస్తులకు, గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఆశాలు ఇతర స్కీం వర్కర్లు చాలీచాలని వేతనాలు అవి కూడా సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్కీం వర్కర్లకు వేతనాలు పెంచమంటే డబ్బులు లేవని చెబుతున్నారన్నారు. మేనిఫెస్టో ప్రకారం ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన ఆరోగ్య వ్యవస్థ లేకుండా ఆశాలు ఇంటింటికి తిరిగి చేసిన సర్వేలతో ఏం ప్రయోజనమని ప్రజారోగ్యం కోసం జిడిపిపిలో 6 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఆశాలకు వయోపరిమితి పెంపు, ప్రసూతి శెలవులు, గ్రాట్యుటీ, భీమా పథకం అమలు చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి యూనియన్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆశాలతో అదనపు పనులు చేయిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పిందని ఉన్నతాధికారులు ఇబ్బందులకు గురి చేస్తే యూనియన్ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మహిళలకు పట్ట పగలే రక్షణ లేదని రాత్రి వేళల్లో పని చేసే మహిళలకు యాజమాన్యమే రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం చెప్పడం సరికాదని యాజమాన్యమే వేధింపులకు పాల్పడితే ఎవరికి చెప్పుకోవాలన్నారు. లౌకిక భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటున్న ప్రజలను, కార్మిక వర్గాన్ని మోడీ ప్రభుత్వం హింసించి, ఓట్ల కోసం కార్మిక వర్గంలో చీలిక చేస్తున్నారన్నారు. కుల మతాలకు అతీతంగా కార్మికులు ఎర్రజెండా చేభూని ఐక్య పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచి హక్కులు సాధించుకోవాలన్నారు. ప్రజలతో ఏర్పడిన ప్రభుత్వాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పనిచేస్తేనే ప్రజాస్వామ్యం బ్రతికి ఉంటుందన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతి సారి స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు సరికాదన్నారు. నిత్యవసరాల ధరలు పెరిగినంత వేగంగా వేతనాలు పెరగడం లేదన్నారు. రాష్ట్రంలో మద్యం ద్వారా కోట్లాది రూపాయలు ఖజానాకు వస్తున్నాయన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ స్కీం వర్కర్ల హక్కుల సాధనకు, సంక్షేమం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు సత్ఫలితాలిచ్చాయన్నారు. కార్మిక వర్గం ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని పెట్టుబడుదారుల కోసం మార్పులు చేస్తే ఉద్యమిస్తామన్నారు. ఆశా వర్కర్లు చేపట్టే పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిల భారత మహాసభలు జరగనున్నాయని తెలిపారు. ఆశావర్కర్క్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్వీనర్ డి.శివకుమారి గడిచిన 3 ఏళ్లలో యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల గురించి నివేదిక సమర్పించి మాట్లాడారు. సంఘాన్ని బలోపేతం చేసుకుని పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. ఒంటరిగా ఏ సమస్యలు పరిష్కారం కావని యూనియన్ ద్వారానే ఎటువంటి సమస్యకైనా పరిష్కారం మార్గం దొరుకుతుందని సమ్మె చేయాలంటే మొదట చైతన్యం కావాలన్నారు.

అమర వీరులకు నివాళులర్పిస్తున్న మహాసభ, విప్లవ గేయాలు ఆలపిస్తున్న ప్రజా నాట్యమండలి కళాకారులు

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా డి.శివకుమారి, జిల్లా అధ్యక్షురాలిగా కె.చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రతకుమారి, కోశాధికారిగా పి.ధనలక్ష్మిలను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



నాగన్నకుంటలో నిలిచిపోయిన మురుగు నీరు

కుండపోత వర్షం.. కాలనీలు జలమయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో ఆదివారం కుండపోత వర్షం కురిసింది. మూడు రోజుల నుంచి క్లౌడ్ బరస్ట్ అవుతుంది. దీంతో శివారు కాలనీలు లోతట్టు ప్రాంతాలు జలమవుతున్నాయి. సత్తెనపల్లి పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం నీరు పోయే మార్గం లేక రోడ్లన్నీ జలమయమయ్యాయి. నాగన్న కుంట, సుదరకాలనీ తదితర శివారు కాలనీలు వర్షపు నీటితో నిండిపోయాయి. నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారు బిల్డింగ్ మెటీరియల్‌ను డ్రెయినేజీ కాలువలపై పొడవటంతో వర్షపు నీరు పోయే మార్గం లేక వర్షపు నీలో ఉంటుంది. నాగన్న కుట్టలో డ్రెయినేజి కాలువ పొంగటంతో మురుగునీరు రోడ్లపైకి చేరటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు పోయే మార్గం లేక ఇళ్ళ ముందర నిలిచిపోయాయి. తాలూకా సెంటర్లో రోడ్డు వర్షం నీటితో నిండిపోవడంతో ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు అవస్థలు పడుతున్నారు.మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసిన స్పందించలేదని నాకనకుంట వాసులు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సాగర్‌వద్ద పర్యాటకుల సందడి

సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక పెరిగింది. దీంతో సాగర్లో ఆదివారం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 16 క్రస్టు గేట్లు 5 అడుగులు, 10 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి 2,70,938 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 3,25,602 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడ నుంచి మొత్తం ఔట్ఫ్లోగా 3,25,602 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇక్కడ నుంచి కుడికాలువకు 9,500. ఎడమకాలువకు 8,807, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33.657, ఎస్ఎల్బీసీకి 2,400, వరద కాలువకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 587.60 అడుగులు కాగా ఇది 305.8626 టీఎంసీలకు సమానం.

పర్యాటకుల సందడి

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ఆదివారం సెలవు దినం కావడంతో, మరోపక్క 26 క్రస్ట్ గేట్లు ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉండడంతో పర్యాటకులు వివిధ వాహనాల ద్వారా పర్యాటక అందాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున సాగర్ చేరుకున్నారు. అనుపు, నూతన బ్రిడ్జి, లాంచీ స్టేషన్, వద్ద పర్యాటకులు సందడి చేశారు.

దళితుల సమాధులు

కృష్ణానది మధ్యలో ప్రాతూరు గ్రామ శ్మశానం

శ్మశాన స్థలం ఏదీ?

- దళితులకు శ్మశాన స్థలం కల్పించటం రాజ్యాంగం హక్కు కాదా?
- ఏళ్ల తరబడి దళితుల శవాలు నీటిలో పెట్టాల్సిందేనా?
- నివాస స్థలం ఎలాగు సక్రమంగా ఇవ్వరు... మనిషి చనిపోతే ఆరడుగుల స్థలమైన కేటాయించండి

చిర్రావూరు నదీ భాగంలో లంక పొలాలలో ఎవరికి వారు నిర్మించుకున్న సమాధులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దేశ స్వాతంత్రం ఏర్పడి నేటికీ 79 సంవత్సరాలు గడుస్తున్న , రాజ్యాంగబద్ధంగా పరిపాలన కొనసాగిస్తామని ప్రమాణాలు చేస్తున్న పాలక పక్షాలు దళితులను ఓటు బ్యాంకుగా చూస్తారే తప్ప దళిత ప్రజల అభివృద్ధికి ఏనాడూ కృషి చేయడం లేదు. ఎవరైనా చనిపోతే కనీస ఆరడుగల స్థలానికి కూడా నోచుకోవడం లేదు. ఏళ్లతరబడి దళితుల శవాలు నీటిలో తేలుతూనే ఉన్నాయి. ఎన్నికలలో తాము గెలిస్తే తమ ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందని, దళితులను ఉద్ధరిస్తుందని ఒక దంపుడు వాగ్దానాలు చేసే పాలక పక్షాలు నేటికీ రాజ్యాంగం సాక్షిగా దళితులను వివక్ష గానే చూస్తున్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులలో దళితులు తమ హక్కులను కోల్పోతూ దుర్భరమైన జీవితాలను గడపాల్సిన పరిస్థితి నేటికీ దాపురుస్తూనే ఉంది. ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నివాసం కల్పించాల్సిన పాలక ప్రభుత్వాలు నేటికీ అణగారిన వర్గాలను అవమానపరుస్తూ, అభివఅద్ధికి నోచుకోకుండా వివక్షకు గురి చేస్తూనే ఉన్నారు. ప్రతి కుటుంబానికి రెండు మూడు సెంట్లు చొప్పున నివాస స్థలం ఇస్తామని, గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు నిర్మించి ఇస్తామని చెబుతున్నా పాలక ప్రభుత్వాలు, దళిత ప్రజలు చనిపోతే శవాలను పూడ్చి పెట్టుకోవడానికి మాత్రం శ్మశాన స్థలాలు కేటాయించడం లేదు.

బడా కంపెనీలకు వందల ఎకరాలు దారా దత్తం.. దళితులకు రెండెకరాల స్మశాన స్థలం కేటాయించడానికి కష్టం..

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వాలు అభివృద్ధి, ఉద్యోగ కల్పన పేరుతో బడా కంపెనీలకు వందల, వేల ఎకరాలు కేటాయిస్తూ జీవోలు జారీ చేస్తూ, ప్రజాధనాన్ని కారు చౌకగా కట్టబెడుతూ, దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగమైన దళిత స్మశాన స్థలాన్ని దళిత పేటకు రెండు ఎకరాలు కేటాయించడం మాత్రం చేయడం లేదు. బతికి ఉన్నన్నాళ్ళు దళితులు అవమానాలకు గురి అవుతూ, అంటరానితనాన్ని అనుభవిస్తూ, చనిపోయిన తర్వాత కూడా వివక్షకు గురి అవుతున్న, పాలక పక్ష ప్రభుత్వాలు బందిలో ప్రాణం పోయిన తర్వాత బొంద పెట్టడానికి స్మశాన స్థలం కేటాయించకుండా వివక్షకు గురి చేస్తూనే ఉన్నారు.

నీటిలోనే.. మగ్గుతున్న దళిత శవాలు

ప్రధాన పాలకపక్ష పార్టీల నాయకుల నివాసాలకు కేంద్రంగా ఉన్న తాడేపల్లి మండలంలో రెండు గ్రామాలలో దళితులు నేటికీ సరైన శ్మశాన స్థలాలు లేక వివక్షకు గురవుతూనే ఉన్నారు. మండల పరిధిలోని ప్రాతూరు, చిర్రావూరు గ్రామాలలో దళిత పేటకు నేటికీ స్మశాన స్థలం లేక, కృష్ణానది పరీవాహక ప్రాంతంలోనే శవాలను పాతి పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కనీసం ప్రహరీ గోడ లేదు. కర్మకాండలు జరుపు కునేందుకు షెడ్డు లేకపోవడం దళితులు ఊరి బయట కూడా వివక్షకు గురవుతూనే ఉంటారనే సాక్ష్యం చిర్రావూరు గ్రామంలో దాపురించింది. గ్రామంలో రెండు దళిత సామాజిక వర్గాల ప్రజలు ఎవరైనా చనిపోతే కృష్ణానది పరీవాహక ప్రాంతం లో పాతిపెట్టుకునే పరిస్థితి నేటికీ ఉంది. కొంతమంది లంక పొలాలలో తమ పొలాలలోనే ఎవరికి వారు చనిపోయిన వారిని సమాధి చేసుకున్న అమానుష ఘటనలు ఉన్నాయి.

అమలుకు నోచుకోని జీవో 1235

కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనాన్ని రూపుమాపాలని దళితులు అభివృద్ధికి నోచుకోవాలని, రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులు దళితులు పొందాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఎన్నో ఏళ్లుగా పోరాడుతూనే ఉంది. ఈ క్రమంలోనే ప్రతి దళిత పేటకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, లేనిపక్షంలో ప్రైవేటు స్థలం కనీసం ఎకరమైన కొని ఇవ్వాలని పాలక పక్షాలను డిమాండ్ చేస్తూనే ఉంది. కెవిపిఎస్ పోరాట ఫలితంగానే జీవో నెంబర్ 1235 సాధించినప్పటికీ పాలక ప్రభుత్వాలు ఆ జీవోని అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ నాయకులారా! ఇప్పటికైనా దళితుల అభివృఅద్ధికి బాటలు వేయండి. తాడేపల్లి మండలంలో వివక్షకు గురవుతున్న దళిత ప్రజలకు శ్మశానాలను రెండు ఎకరాలు చొప్పున కేటాయించి దళితుల పట్ల చిత్తశుద్ధిని చాటుకోండి.

జగనన్న కాలనీలో వసతులు మెరుగుపరచాలి : సిపిఎం

ప్రజాశక్తి - చేబ్రోలు

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, జనగన్న కాలనీలో రోడ్ల దుస్థితి

జగనన్న కాలనీలో వసతులు మెరుగుపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చేబ్రోలు కొత్త రెడ్డిపాలెం దగ్గర ఉన్న జగనన్న కాలనీలోని ప్రజలు పడుతున్న బాధలను ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు. 540 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ నేటికీ రోడ్లు, కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం, చేబ్రోలు పంచాయతీ అధికారులు జగనన్న కాలనీలో సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ మొత్తం మీద 7 బోర్లు మాత్రమే ఉండడం వల్ల నీటి పంపిణీ సక్రమంగా లేదని అన్నారు. సౌకర్యాలు మెరుగు చేస్తే ప్రజలు వచ్చి ఉండడానికి ఆసక్తి చూపుతారని అన్నారు. జగనన్న ఇళ్లపై కూటమి ప్రభుత్వం చవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. సమస్యల పరిష్కారానికి పంచాయతీ అధికారులు సర్వ చూపకపోతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు హనుమంతరావు మస్తాన్‌వలి, తులసి, బాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

'అసైన్డ్' రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

ప్రజాశక్తి - తుళ్లూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

రాజధాని ప్రాంతంలో అసైన్డ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ చెప్పారు. మండలంలోని రాయపూడిలో అసైన్డ్ రైతులతో ఆదివారం నాయన సమావేశమయ్యారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు, సమస్యల పరిష్కారంలో సిఆర్‌డిఎ అధికారుల నిర్లక్ష్య వైఖరి, స్పష్టత కొరవడడంపై రైతులు ఎమ్మెల్యే వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రికి కూడా ఈ అంశాలను తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అసైన్డ్ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించం : సిఐ

ప్రజాశక్తి- తాడేపల్లి

మాట్లాడుతున్న సిఐ వీరేంద్రబాబు

ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షిమని తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు హెచ్చరించారు. ఆదివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ రికార్డ్‌లకెక్కిన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే పనులు చేసినా, ఇతరులను బెదిరించినా, చట్టవిరుద్ధమైన వ్యవహారాలు చేసినా వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని స్పష్టం చేశారు. గంజాయిను ఎవరు కలిగి ఉన్నా, లేదా రవాణా చేసినా వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఇకపై ఎవరు చట్టవిరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. తమ జీవితాన్ని సక్రమ దిశలో మార్చుకోవాలని చెప్పారు.

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం భారతి

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌కు మున్సిపల్ బాలుర హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక కొత్తపేటలోని శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్‌ఎం కె.భారతి ఆదివారం వెల్లడించిన వివరాల ప్రకారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల 20వ తేదీన జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న లీల నాగేంద్రబాబు, దమ్ము తేజ, అండర్17 బాలికల విభాగంలో పాలపర్తి హేమంభద్ర లక్ష్మీ ప్రసన్న పాల్గొన్న ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం కె.భారతి, వ్యాయామ ఉపాధ్యాయులు టి.ప్రసాదకుమారి, కొడాలి గోవర్ధన, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో మంగళగిరి క్రీడాకారుల విజయం

ప్రజాశక్తి - మంగళగిరి

క్రీడాకారులతో కోచ్

రేపల్లె మండలం ఉల్లిపాలెం గ్రామంలో ఈనెల 20వ తేదీన జరిగిన 69వ స్కూల్ గేమ్స్ తైక్వాండో జిల్లా స్థాయి సెలక్షన్ పోటీల్లో మంగళగిరి అమరావతి తైక్వాండో కొరియన్ మార్షల్ క్లబ్ కి చెందిన క్రీడాకారులు మెరిసి పతకాలు సాధించారని కోచ్ దుర్గాప్రసాద్, జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ పి.సుబ్బారావు ఆదివారం తెలిపారు. అండర్-14 బాలబాలికల విభాగంలో పి. రాధిక, ఎస్.కె. ధానిష్ హుస్సేన్ గోల్డ్ మెడల్స్ సాధించగా, అండర్-17 విభాగంలో కె.ప్రేమ్‌రూపేష్ బంగారు పతకం సాధించాడు. దీంతో వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని వారు తెలిపారు. బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు అక్టోబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

గొప్ప సంఘ సంస్కర్త గురజాడ

ప్రజాశక్తి - తాడేపల్లి

నివాళులర్పిస్తున్న నాయకుల

సమాజంలో వేళ్లూనుకొని ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలి, నవ సమాజానికి బాటలు వేసిన గురజాడ సంఘసంస్కర్తలలో అగ్రగడని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి కొనియాడారు. ఆదివారం గురజాడ జయంతి కొత్తూరులో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూఢవిశ్వాసాలుకు వ్యతిరేకంగా సంఘాన్ని మేల్కొలిపిన మహనీయుడు గురజాల అప్పారావు అందరికీ ఆదర్శనీడని చెప్పారు. ముందుగా గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రజక వఅత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు గురజాడ అప్పారావు జీవితంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న బాలబాలికలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బి.వేణుగోపాల్‌రెడ్డి, గుడ్ న్యూస్ స్కూల్ టీచర్ లక్ష్మి, దొంతిరెడ్డి చైతన్యరెడ్డి, కేసరి పూజిత, రేఖాకుమారి, బాల బాలికలు సాయి రెడ్డి, గోకుల్ రెడ్డి, సహస్ర రెడ్డి, కుషాల్ రెడ్డి, బాలబాలికలు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

దసరా మహోత్సవాల పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - కారంపూడి

దేవి శరన్నవరాత్రులు, విజయదశమి పండగ పర్వదినాలను పురస్కరించుకొని కారంపూడి ఆర్యవైశ్య వీధిలోని శ్రీషిరిడి సాయి-సత్యసాయి మందిరంలో ఆదివారం దసరా మహోత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయి భక్తులు సమూహ భజనాలు నిర్వహించారు. దసరా మహోత్సవాల పుస్తకంలో తొమ్మిది రోజుల శరన్నవరాత్రి ప్రత్యేక పూజలు, ఇతర కార్యక్రమాలు పొందుపరిచారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా మహోత్సవాలను విశిష్టంగా నిర్వహిస్తున్నాం. ఈసారి భక్తులకు ముందుగానే కార్యక్రమాలపై అవగాహన కలగాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని సిద్ధం చేశాం. రోజూ భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మ

ప్రధానోపాధ్యాయుల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏపి ప్రధానోపాధ్యాయ సంఘం పల్నాడు జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.రవి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.తిరుమలేష్, బి.సత్యం, పల్నాడు అధ్యక్ష కార్యదర్శులు ఆర్.గోవిందరాజులు, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదవీ విరమణ పొందిన మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా స్థాయిలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన వారికి జిల్లా సంఘం నాయకులు సన్మానించారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

ప్రజాశక్తి - వినుకొండ

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏనుగుపాలెం పిహెచ్సి సెంటర్లో క్లాప్ మిత్ర లకు హెల్త్ చెకప్ చేశారు. అనంతరం సర్పంచ్ మాదినేని వెంకటలక్ష్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. డాక్టర్ నాగేశ్వరరావు నాయక్ క్లాప్ మిత్రులకు బ్లడ్ టెస్ట్ షుగర్ టెస్ట్ కిడ్నీ బిపి టెస్ట్ నిర్వహించి టాబ్లెట్స్ ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో సుందర్‌రెడ్డి మాట్లాడుతూ హరితబారులు, గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రులు ఒకటేనని అన్నారు. మండల స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత, పరిస రాల పరిశుభ్రత అవసరమని అన్నారు.ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్స్, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని చింతపల్లి గ్రామంలోని యంపియూపీ స్కూల్ 2006-2007 ఆరవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి షేక్.రఫీ అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాలు వై.వెంకటేశ్వర్లు మాటాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండటం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యా యులు చిట్టిబాబు, బి.శ్రీని వాసరావు, కృష్ణప్రియ, సునాద్, పి.కోటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో అప్రకటిత విద్యుత్ కోతలు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల కేంద్రం రొంపిచర్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల వినియోగదారులు వాపోతున్నారు. కొద్ది రోజులుగా విద్యుత్ అప్రకటిత కోతలు సర్వసాధారణమయ్యాయని రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో కంప్యూటరీకరణ చెందిన ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కంప్యూటర్ ఇనిస్టిట్యూషన్స్, పప్పులమిల్లులు, రైస్‌మిల్లులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపారులు తదితర రంగాల ప్రజలు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో అప్రకటిత విద్యుత్ కోతలతో రోగులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఇంటా పెరిగిన అధునాతన ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం, వాతావరణంలో వచ్చిన తీవ్ర మార్పులు, ఏసీలకు అలవాటు పడిన ప్రజలు కాసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోతే తట్టుకునే పరిస్థితి లేదు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే విద్యుత్ కార్యాలయం ఎదుట భైఠాయిస్తామని గ్రామ పెద్దలు, వినియోగదారులు హెచ్చరిస్తున్నారు.

యార్డు చైర్మన్‌చే కరాటే పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా డ్రాగన్ షుటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో బెల్ట్ టెస్ట్ పోటీలు ఆదివారం నిర్వహించారు. పోటీలను సత్తెనపల్లి మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యంగా బాలికలు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని సూచించారు. పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి 200మంది బాలబాలికలు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మెడల్స్ అందచేశారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి కె.వెంకటేశ్వరరావు, ఆర్.బి డ్రాగన్ కరాటే ఫౌండర్ పి.రాంబాబు, జూడోసీనియర్ కోచ్ జి.సాయిరాం, గుంటూరు ఆర్.బిడ్రాగన్‌కరాటే అధ్యక్షులు రవి, శిరీష పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

గురజాడకు నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆదివారం పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మహ మ్మద్ షకీలా బేగం, విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్‌బాబు మాట్లాడుతూ రచయిత, సంఘసంస్కర్త, హేతువాది, అభ్యుదయ కవితా పితా మహుడు గురజాడ అప్పారావు రచనలు 19వ శతాబ్దం చివరిలో, 20 వ శతాబ్దం మొదటిలో విశేష ప్రాచుర్యం పొందాయని తెలిపారు. వారు రచించిన కన్యాశుల్కం నాటకం విశేష ఆదరణ పొందిందని, ఆనాడు సమాజం లో ఉన్న మహిళల పట్ల వివక్షతను ఎత్తి చూపారని, దేశమును ప్రేమించుమన్న వంటి గేయాలు అభ్యుదయ భావాలను రేకెత్తించాయన్నారు. రచనలలో వాడుక భాషను విరివిగా వినియోగించారని తెలిపారు. కవి శేఖర బిరుదును అందుకున్నారన్నారు. వారి అభ్యు దయ భావాలను ముందుకు తీసుకువెళ్ళటమే మనం వారికి ఇచ్చే నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కోకన్వీనర్ కొత్తవెంకటశివరావు, సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకటసుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, పి.భువనేశ్వరి, మర్రిలక్ష్మి, పుష్పావతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు శాఖ గ్రంథాలయంలో మహాకవి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను గ్రంథాలయ నిర్వాహకులు ఆదివారం నిర్వహించారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. 19, 20వ శతాబ్ది మొదటి దశకంలో ఆయన చేసిన రచనలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాటకానికి సాహితీలోకంలో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే 'సంఘం శరణం గచ్ఛామి'అనే నాటకాన్ని సోమవారం స్థానిక 12వ వార్డు చంద్రమౌళి పార్క్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో ఉచ్చితంగా ప్రదర్శిస్తున్నట్లు పల్నాడుజిలా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కారుచోళ రోశయ్య, చిలకలూరిపేట మండల కమిటీ అధ్యక్షులు సాతులూరి లూథర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాలపై కళారూపంలో ప్రదర్శించబడుతోందన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలో ఉన్న భారతీయులందరికి సమాన ప్రాథమిక హక్కుగా ఇచ్చిన ఓటుహక్కుకు నేడు ప్రమాదం పొంచి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ లక్ష్యాలైన లౌకికవాదం, సౌమ్య వాదం వంటి వాటిని తొలగించాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బాబా సాహెబ్ అం బేద్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాలను ప్రజలకు గుర్తు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నాటకం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రజలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ ఆశయాలతో ముందుకు పోవాలన్నారు.

యూరియా, డీఏపీ పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు: చీఫ్ విప్ జీవీ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గం, పల్నాడు జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత అన్న మాట వినిపించకూడదని, యూరియా, డీఏపీ పక్కదారి పట్టించే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశిం చారు. రైతులకు అవసరమైన ఎరువుల విషయంలో ఎవరు తప్పు చేసినా, ఏ పార్టీ వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ఆదివారం జిల్లా, నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. రైతు ఎన్ని ఎకరాలు పంటవేస్తే అన్ని ఎకరాలకు యూరియా, డీఏపీ అందించేలా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు మాట్లాడుతూ అన్ని గ్రామాలతో పాటు సొసైటీల్లోనూ కావాల్సిన ఎరువులు నిల్వ చేశామన్నారు. రైతుల అవసరాలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ఆ గ్రామాలకు లోడ్లు పంపిస్తున్నామని చెప్పారు. డీఏపీ పరంగా ఎక్కడా సమస్య లేదని, యూరియా విషయం లోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ రవికుమార్, వినుకొండ వ్యవసాయ అధికారి వరలక్ష్మి, బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల వ్యవసాయాధికారులు అబ్బూరి అంకారావు, రామారావు, ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గంగాధర్

సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి

ప్రజాశక్తి - క్రోసూరు

నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని మాచర్లకు విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అందించారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించిన షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు రాయితీ, దేవాలయాలలో టెస్ట్ బోర్డు మెంబర్లుగా అవకాశం, త్వరలో ఆదరణ పథకం ప్రవేశపెట్టబోతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నాయి బ్రాహ్మణ కులానికి జిఓ పటిష్టం చేయాలని గంగాధర్ కోరారు. తెలుగుదేశ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన జిఓలను అమలయ్యే విధంగా చూడాలని గంగాధర్ ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో, పోలీస్ బ్రాండ్ పోలీస్ బార్బర్ ఉద్యోగ అవకాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దేవాలయాలలో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణ ఉద్యోగ పోస్టులను వెంటనే నియమించాలని కోరారు.

ప్లాస్టిక్ ఇచ్చి వస్తువులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామపంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరి చేందకు గ్రాగాలలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను, పునర్వినియోగానికి ఉపయోగపడే వస్తువులను స్వచ్ఛరథం ద్వారా కొనుగోలు చేయడానికి సత్తెనపల్లి మండలంలో స్వచ్ఛరథాన్ని ప్రారంభించినట్లు ఇన్చార్జి ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు తెలిపారు. సత్తెనపల్లి మండలం నందిగామలో తొలిసారిగా స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, సత్తెనపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు ఆళ్ల అమరేశ్వరరావు, నర్సరావుపేట పార్లమెంట్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య, డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్, ఐటీసీ అసిస్ట్ ట్రైనర్ సిహెచ్ బొల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చిలువూరి కష్ణ ప్రసాద్, చెల్లంచెర్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కంభంపాటి వెంకట కోటయ్య మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరుకు చెందిన ఆర్య వైశ్య సంఘం పెద్ద కంభంపాటి వెంకట కోటయ్య (80) ఆది వారం మృతి చెందినట్లు ఆర్య వైశ్య సంఘం నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ కంభంపాటి వెంకట కోటయ్య మృతి ఆర్యవైశ్య సంఘానికి తీరని లోటు అన్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించి కన్నీటి వీడ్కోలు తెలిపారు. వెంకట కోటయ్య క్రోసూరులో నివసిస్తున్న ధనిక, నిరుపేద కుటుంబాల్లో సంభవించే పలు కార్యాక్రమాలకు హాజరై దగ్గరుండి చూసుకునేవారన్నారు. సంతాపం తెలిపిన వారిలో కోట ప్రభాకర్, చుండూరు రామకోటేశ్వరరావు, తొమ్మండ్రు నాగేశ్వరరావు, తొమ్మండ్రు గురునాథం, కూరపాటి లక్ష్మి నారాయణ, కూనల శ్రీనివాసరావు, (బెల్లంకొండ శ్రీను), బింగి శ్రీను, బింగిరమణ, బొగ్గవరపు నాగేశ్వరరావు, అను ముల పూర్ణ చంద్రరావు, జుజ్జూరి వెంకట్రావు, బింగిఅంజి, చుండూరు కేశవరావు, ఏలూరి ఆదినారాయణ, కంభంపాటి

నేటి నుంచి దసరా నవరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల కంపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవస్థానం ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఉత్సవా లను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. మందిరం చైర్మన్ కాలారి సుబ్బారావు, వసంత దంపతులు, భక్త బృందం ప్రతినిధులు జగదీష్, షరీఫ్, పూజారిపవన్ శర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జబ్బార్ సిద్ధిక్

వడ్డీ రహిత సమాజ నిర్మాణమే ఖిద్మత్ సంస్థ లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్డీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఖిద్మత్ మ్యాక్స్ సొసైటీ 10ఏళ్ళుగా ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తోందని సర్వత్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ డైరెక్టర్ అబ్దుల్ జబ్బార్ సిద్ధిక్ అన్నారు.ఈ సందర్భంగా గుంటూరులో సమావేశం నిర్వహించారు. జబ్బార్ సిద్ధిక్ మాట్లాడుతూ బ్రాంచ్‌తో ప్రారంభమైన ఈ క్రెడిట్ సొసైటీ నేడు ఆంధ్ర, తెలంగాణ, కర్నాటకలో 47 బ్రాంచ్‌లు, 1.25 లక్షల సభ్యులతో ప్రతి ఏటా రూ.400 కోట్లు లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సంస్థ కృషి చేస్తోందని చెప్పారు. ఖిద్మత్ క్రెడిట్ సొసైటి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్ మాట్లాడుతూ వడ్డీతో కూడిన రుణాల వల్ల పేదలు పేదలుగానే ఉంటారన్నారు. అందుకోసమే వడ్డీ రహిత సమాజంపై అవగాహన కల్పిస్తూ పేదలు వ్యాపారాలు నిర్వహించుకోవటానికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. గుంటూరు ప్రజలందరూ సొసైట్‌లో అకౌంట్స్ ఓపెన్ చేసుకొని, సొసైటీ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కరీముద్దిన్ పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఎన్‌సిసి విద్యార్థులతో సేవా పక్వాడ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 22 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎ.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌సిసి విద్యార్థులతో సేవా పక్వాడ కార్యక్రమం నిర్వహిం చారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ ఉదయకుమార్ మాట్లాడుతూ ప్రజలలో సేవా భావాన్ని పెంచడం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్యంపై దృష్టి సారించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్, ఎన్ఎస్ఆర్ఎం హైస్కూల్, ఎస్ఆర్ఎస్ఎంబి హైస్కూల్, ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్, విఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని 22 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కల్నల్ జె.మహేష్ పర్యవేక్షించారు. ఎన్సిసి ఆఫీసర్స్ పరిశా సర్దార్, కొప్పంటి స్వామి అశోక్, పిఐ స్టాఫ్ సుబేదార్ సునీల్, బిహెచ్ఎం నాగరాజు, హవల్దార్ అనంత్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళకరం జిఈఎంఎం.కె-1 కృత్రిమ చేతులను ఉచిత పంపిణీకి సంబం ధించిన పోస్టరును ఆదివారం మంగళగిరిలోని ఏకో పార్కు వద్ద, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నేచర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ప్రెగడ రాజ శేఖర్ మాట్లాడుతూ, జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక జిఇఎంఎంకె-1 కృత్రిమ చేతులు దివ్యంగులు దైనందిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. వాకర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో కృత్రిమ చేతులను ఉచితంగా అందించిందని, అవి వారి జీవితాలను ప్రభావితం చేశాయని చెప్పారు. నేచర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాంద్రు రవి కుమార్ మాట్లాడుతూ ఈ కృత్రిమ చేతులను జర్మనీ నుంచి దిగుమతి చేసుకుని అందజేయడం గర్వ కారణంమని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, సెక్రెటరీ నిరంజన్ గుప్తా, క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సౌకర్యాలకు నోచని ఆర్టీసీ బస్టాప్

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాప్ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. వర్షం పడితే చాలు బస్టాప్ ప్రాంగణం మొత్తం నీటికుంటలు బురదతో నిండపోయి అడుగు పెట్టడం కూడా కష్టంగా మారింది. ఆవులు, పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ ప్రాంగణాన్ని అపరిశుభ్రంగా మారుస్తున్నాయని స్థానికులు తెలిపారు. బస్‌షెల్టర్లు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు ఎండకు, వానకు రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోంది. తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రివేళల్లో మందుబాబుల అసాంఘిక కార్యకలాపాలు స్థానికులకు ఆందోళన కలిగిస్తున్నాయి. బస్టాప్ చుట్టూ మురికినీరు నిల్వ ఉండటం, ఆవరణలో బహిరంగంగా మల, మూత్రములు విసర్జించటం వలన వచ్చే దుర్గంధానికి తట్టుకోలేకపోతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా స్పందించడం లేదని తక్షణమే ఫిరంగిపురం బస్టాప్ మరమ్మతులు చేసి, శుభ్రత సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బురదనీటితో నిండిన బస్టాండు ఆవరణం

బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి - మంగళగిరి, తుళ్లూరు - మంగళగిరికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. అమరావతి నుంచి పెదమద్దూరు, వడ్డమాను, అనంతవరం, నెక్కల్లు, పెదపరిమి, నీరుకొండ మీదుగా మంగళగిరికి ఆర్‌టిసి బస్సులు రాకపోకలు సాగించేవి. రోడ్డు దెబ్బ తినడంలో బస్సులు నడపలేమంటూ ఆర్‌టిసి అధికా రులు రాకపోకలను నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులకు ఆటోలే దిక్కయ్యాయి. ప్రయాణీకుల విజ్ఞప్తి మేరకు గత వైసిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఇంతలో ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండులైన్ల రోడ్డును నిర్మించారు. కానీ బస్సు సౌకర్యాన్ని మాత్రం పునరుద్ధరించ లేదు. రోడ్డు నిర్మించినా 'ప్రయాణం కష్టాలు' తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతం తుళ్లూరు నుంచి మంగళగిరికి కూడా బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణీకులు కోరుతున్నారు. గతంలో తుళ్లూరు నుంచి మంగళగిరికి మూడు బస్సులు నడిచేవి. ప్రస్తుతం ఒక్క బస్సు కూడా రావడం లేదు. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వం బస్సులు లేకుండా చేస్తే ప్రయోజనం ఏమిటని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.

అమరావతి - మంగళగిరి రోడ్డు

ట్రెక్కింగ్‌తో మానసిక, శారీరక వికాసం

ప్రజాశక్తి-గుంటూరు

ఆరోగ్యవంతులైన యువతీ యువకులతో పాటు శరీరం సహకరించే ప్రతి ఒక్కరూ ట్రెక్కింగ్‌ను అలవాటుగా చేసుకుంటే అద్భుతమైన శారీరక మానసిక ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గుంటూరు యూనిట్ చైర్మన్ డాక్టర్ కె.కొండయ్య అన్నారు. వైహెచ్ఎఐ గుంటూరు యూనిట్ సర్వసభ్య సమావేశం స్థానిక టిజెపిఎస్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. గుంటూరు యూనిట్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ కలుషిత వాతావరణంలో కృతిమంగా జీవించ డానికి అలవాటుపడ్డ వారు ట్రెక్కింగ్ ద్వారా మరో అద్భుతమైన ప్రపంచాన్ని, సుందర స్వప్నాన్ని సహకారం చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు యూనిట్ వైస్ ప్రెసిడెంట్ జానకి, కేశవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుణ రంజన్, భాను, జాయింట్ సెక్రెటరీ శ్రీలత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ కొండయ్య

సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

ప్రజాశక్తి - చేబ్రోలు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటింటి ప్రచారంలో అధికారులు కోరారు. 24 గంటలు ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఆర్ఎంపీల దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేదని అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాలానుగుణ వ్యాధుల నివారణ చర్యలపై సమావేశాలు, ఇంటింటి ప్రచారం నిర్వహించామని ఎంపీడీవో టి.ఊహారాణి తెలిపారు. ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆర్.ఎం.పిల దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేదని ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉన్నారని చెప్పారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం రవిశంకర్, ఆర్ డబ్ల్యు ఎస్ పి శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ శైలజ, పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి.ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రైతులకు డ్రోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

రైతాంగానికి "కిసాన్ డ్రోన్" అందజేత

ప్రజాశక్తి - చేబ్రోలు

రైతాంగానికి"కిసాన్ డ్రోన్"ను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందజేశారు. వ్యవసాయయాంత్రీకరణ, నూతన సాంకేతికత అందిపుచ్చుకునేందుకు యువ రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రూ.9.80 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్ పొందేందుకు బ్యాంకు రుణ సదుపాయం పొందిన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులతో కలసి "కిసాన్ డ్రోన్" (డ్రాగో డ్రోన్స్ క్రిషి 3 ప్రో) అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 800 గ్రామ స్థాయి కిసాన్ సమైక్యలను ఏర్పాటు చేసి రైతులకు డ్రోన్స్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నా రు. ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణలో భాగస్వామ్యమై నూతన సాంకేతికను అందిపుచ్చుకునేందుకు ముందడుగు వేసిన యువ రైతుల బృందానికి ఆయన అభినం దనలు తెలిపారు. పొన్నూరు ఏడిఏ వి.రామకోటీశ్వరి, మండల వ్యవసాయాధికారిని పి.ప్రియ దర్శిని, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ట్రస్టు సభ్యులు, ఇతరులు

ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శివాలయం వద్ద ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, జనసేన నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, మన్నెం శ్రీనివాసరావు, అరుణ భక్తులకు భోజనాన్ని వడ్డించారు. పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రెండేళ్లుగా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, కర్నాటి శివసత్యనారాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, చాగంటిపాటి దేవవర్ధన్, ఖడ్గ శ్రీనివాసరావు, పందేటి శ్రీను, కళ్ళం శివ సాంబిరెడ్డి, ఆలూరి ఉమామహేశ్వరరావు, ప్రసాద్, భోజనపల్లితాండవ, చీదేళ్ల వాసు, కోదాడ శ్రీనివాసరావు, చిరుమామిళ్ల రంగారావు, యేల్చూరి వెంకట సుబ్బారామిరెడ్డి, వీర రాఘవులు, నంద్యాల గోపాలకష్ణ, గండికోట అచ్చయ్య, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, జంజనం శ్రీనివాసరావు, కూర్మాళ్ళ సుబ్రహ్మణ్యం, నూతలపాటి వెంకటేశ్వరరావు, శ్రీహరి, సురేష్, తాడిశెట్టి సాంబశివరావు, పాల్గొన్నారు.

చిలకా విజయ్‌కి మాతృవియోగం

ప్రజాశక్తి - తుళ్లూరు

భాగ్యమ్మకు నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి మాణిక్య వరప్రసాద్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్‌కి మాతృ వియోగం కలిగింది. విజయ్ కుమార్ తల్లి భాగ్యమ్మ (85) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. భాగ్యమ్మ మృత దేహానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, అమరా వతి దళిత జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండలంలోని రాయపూడిలో భాగ్యమ్మ అంత్య క్రియలు నిర్వహించారు.

మాట్లాడుతున్న జస్టిస్ రవినాథ్ తిల్హరి

న్యాయవాదులు నాణ్యమైన సేవలందించాలి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా క్రిమినల్ కేసులలో అర్హులైన కక్షిదారులకు నాణ్యమైన న్యాయసేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్స్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హరి కోరారు. రాష్ట్రంలోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాదుల రెండ్రోజుల శిక్షణ చిన్న కాకాని వద్ద జ్యూడిషియల్ అకాడమీలో ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ డిఫెన్స్ కౌన్సెల్ న్యాయ వాదుల వ్యవస్థ నూతనంగా ఏర్పాటు చెయ్యడం జరిగిందని, క్రిమినల్ కేసులలో ముద్దాయిలకు ఉచిత న్యాయసహాయం అందించడానికి ఈవ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కౌన్సిల్ న్యాయవాదులు మంచి న్యాయ సేవలు చేయడానికి నిరంతరం శ్రమిస్తూ, అప్పుజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఎ.హరిహరనాథ్‌శర్మ మాట్లాడుతూ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు నూతనంగా చట్టాలలో వస్తున్న మార్పులను నిరంతరం అధ్యయనం చెయ్యడం ద్వారా సరికొత్త మెళుకువలు పెంపొందించుకోవడం వలన కక్షిదారులకు సత్వర న్యాయ సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జ్యూడిషల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తంకుమార్, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి బి.హిమబిందు, డిప్యూటీ సెక్రట్రీ, జ్యూడిషియల్ అకాడమీ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భారవి

సుందరయ్య నగర్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక 41వ డివిజన్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సిహెచ్ హరిబాబు స్మారక కేంద్రం ఆధ్వర్యంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణా సంస్థ సహకారంతో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఎల్.ఎస్.భారవి ప్రారంభించి మాట్లాడుతూ హరిబాబు పేద ప్రజలు నివశించే సుందరయ్య నగర్ వంటి కాలనీల అభివఅద్ధి కోసం అవిశ్రాంతంగా కఅషి చేశారని, ఆయన పేరుతో వైద్యశిబిరం నిర్వహించటం అభినందనీయం అన్నారు. హరిబాబు స్మారకకేంద్రం నిర్వాహకులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వైద్యశిబిరం నిర్వాహకులు నాగబాబు మాట్లాడుతూ శంకర్ కంటి ఆసుపత్రి, అంధత్వ నివారణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్‌లు అవసరమైన వారికి ఉచితంగా శంకర్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు చేస్తామని తెలిపారు. 200 మందికి పరీక్ష చేయగా 70 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ సుప్రియా, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో స్మారక కేంద్రం నిర్వాహకులు కె.నళినీకాంత్, సుందరయ్య నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్.మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు, నాయుడు పద్మ, తరుణ్‌సింగ్, కె.సుజాత, ఎండి ముస్తాక్ అహ్మద్, ఎస్.పద్మనాభుడు, ఎం.అచ్యుతకుమారి, పి.మురళి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రోత్సాహకాలు

రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి

మత్స్యశాఖ జిల్లా అధికారి పి.ఎన్.కిరణ్‌కుమార్

జిల్లాలో మత్స్య సంపదను అభివృద్ధి చేసేందుకు మత్స్యకారులకు పలు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి పి.ఎన్.కిరణ్‌కుమార్ తెలిపారు. రిజిస్ట్రర్ చేసుకున్న ప్రతి మత్స్యకారుడికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను అందిస్తామని తెలిపారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

చేప పిల్లల ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలు?

నిడుబ్రోలులోని చేపపిల్లల కేంద్రం నుంచి 13.50 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేసి వాటిని ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానదిలోకి వదులుతున్నాం. ప్రైవేటు ఉత్పత్తి కేంద్రాల నుంచి మరో 6.20 లక్షల పిల్లలను కలిపి మొత్తం 19.70 లక్షల పిల్లలను చేపలుగా వృద్ధికి కృష్ణానదిలోకి జారవిడుస్తాం. 8 నుంచి 9 నెలల్లో పిల్లలు వృద్ధి చెంది కిలో కన్నా ఎక్కువ బరువుతో తయారు అవుతాయన్నారు. మత్సకారులు వీటిని పట్టుకుని వివిధ ప్రదేశాల్లో విక్రయిస్తుంటారు. కిలో రూ.110 నుంచి రూ.120 వరకు ధర పలుకుంది.

జిల్లాలో ఎంత మంది మత్స్యకారులు రిజిస్ట్రర్ చేసుకున్నారు.?

జిల్లాలో 578 మంది మత్స్యకారులు తమ పేర్లను తమ శాఖ వద్ద రిజిస్ట్రర్ చేసుకున్నారు. వీరు లైసెన్సులు పొందారు. లైసెన్సులు పొందని వారు కూడా ఈ రంగంలో ఉన్నారు. రిజిస్ట్రర్ కాకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ప్రోత్సహకాలు అందవు. అందువల్ల ఈ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ రిజిస్ట్రర్ చేసుకోవడం తప్పని సరి. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా ఇస్తారు.

మత్స్యకారుల ఉపాధికి చర్యలు?

జిల్లాలో చేపలు పట్టడమే వృత్తిగా ఉన్న మత్స్యకారులు కేవలం సముద్రంలోనే కాకుండా మైదాన ప్రాంతాల్లో వీరు చేపలు పెంపకం, చేపలను పట్టడం,విక్రయంలో కీలక పాత్ర పోషిస్తారు. చేపలు పట్లే వృత్తిలో అన్ని తరగతుల వారు ఉన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసిలతో పాటు ఓసి కేటగిరి వారు ఉన్నారు. నదులు, కాల్వల్లో చేపలు పట్టే వారికి ఉపాధి అవకాశాలు పొంపొందించేందుకు వీలుగా జిల్లాలో 23 ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీలు పనిచేస్తున్నాయి. వీటిల్లో 17 సంఘాలు పురుషులు, ఆరు సొసైటీలు మహిళలకు ఉన్నాయి. మొత్తం 2260 మంది ఉపాధి పొందుతున్నారు. కృష్ణానదీపరివాహక ప్రాంతంలో మొత్తం 578 మంది లైసెన్సులు పొంది సాగులో ఉన్నారు. ప్రభుత్వ అధీనంలో 100 ఎకరాలకు పైగా చెరువులు నాలుగు ఉన్నాయి. వీటిల్లో చేపల పెంపకం జరుగుతోంది.

మత్సకారులకు విద్యుత్ సబ్సిడీ ఉందా?

చేపలు, రొయ్యల సాగు రైతులకు చెరువులకు అవసరం అయ్యే విద్యుత్‌ను సబ్సిడికి యూనిట్ రూ.1.50కి అందిస్తున్నారు. మొత్తం ఏడు మండలాల పరిధిలో 14 గ్రామాల్లో 65 మంది రైతులు చెరువులను నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రర్ చేసుకున్న ఆక్వా రైతులకు మాత్రమే ఎగుమతికి అనుమతి ఇస్తారు. జిల్లాలో మొత్తం 195 రొయ్యల చెరువులు ఉన్నాయి. తెనాలి రూరల్‌లో 57.31 ఎకరాలు, చేబ్రోలులో 70.03 ఎకరాలు, కాకుమానులో 10.74 ఎకరాలు, వట్టి చెరుకూరులో 21.77 ఎకరాలు, తుళ్లూరులో రెండు ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా జిల్లాలో 36 మందికి 8.25 లక్షల సొమ్ము బ్యాంకుల నుంచి రుణం అందిస్తున్నాం.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

మాట్లాడుతున్న అనురాధ, పల్నాడు జిల్లా గర్ల్స్ కన్వీనర్, కో కన్వీనర్‌లుగా ఎన్నికైన నవిత, అమూల్య

విద్యార్థినీలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విద్యార్థినీలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ అన్నారు. పల్నాడు జిల్లా ఎస్‌ఎఫ్ఐ గర్ల్స్ కన్వెన్షన్ సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల లయోలా కాలేజీలో ఆదివారం నిర్వహించారు. అనురాధ, లయోలా కాలేజీ డైరెక్టర్ వంశీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు పోరాటాలు చేయాలంటే అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాటన్నిటినీ అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ అమూల్య మాట్లాడుతూ హాస్టల్ సమస్యల పరిష్కరించాలని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పల్నాడు జిల్లా కన్వీనర్‌గా నవిత, కో కన్వీనర్‌గా అమూల్య, 10 మందిని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఐద్యా నాయకులు గుంటుపల్లి రజిని, గద్దె ఉమశ్రీ, ఎస్‌ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

కోనేరు అశోక్‌ను సత్కరిస్తున్న లావు రత్తయ్య

చదరంగం ఒక జీవన పాఠశాల : కోనేరు అశోక్

ప్రజాశక్తి - గుంటూరు

చదరంగం నా జీవితంలో ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక జీవన పాఠశాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో '62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు' ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో కోనేరు అశోక్ , విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ లాల్‌తమునా, చీఫ్ ఆర్బిటర్ అనంత రామన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.సురేష్, చీఫ్ అడ్వైజర్ కేవీవీ శర్మ, సెక్రటరీ కే.జగదీష్, గుంటూరు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రవీంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గుర్రం జాషువా పద్య పఠన పోటీలు

ప్రజాశక్తి - గుంటూరు

గుర్రం జాషువా పద్య పఠన పోటీలు అధివారం ఉత్సాహంగా జరిగాయి. ఆయన 130వ జయంతిని పురస్కరించుకొని జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు అనూహ్య స్పందన వచ్చింది. పద్య గాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పద్యాలు ఆలపించారు. ోటీలకు కొణతం నాగేశ్వరరావు, జి.శ్యామ్ జడ్జిలుగా వ్యవహరించగా జి.శ్రీనివాసరావు హార్మనీ సహకారం అందించారు. అనంతరం ఎన్.భావన్నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఇటీవల వివిధ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సభలో రామారావు మాట్లాడుతూ జాషువా ఆధునిక కవులలో స్థానం పొంది, అప్పటి సమకాలీన భావ కవిత్వ ఒరవడి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనంతో కవితా రచన చేశాడని, అందుకే ఆయన నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. కుల వివక్షతతో అనేక రకాలుగా అవమానాలు ఎదుర్కొన్నాడని, అందుకే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈమూఢా చారాలపై తిరగబడ్డాడని తెలిపారు. ఛీత్కా రాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడ న్నారు. అటువంటి జాషువా కవిత్వాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కిరణ్, ప్రజా గాయకులు పి.వి.రమణ, ప్రజానాట్యమండలి నాయకులు లూదర్‌పాల్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.సమీర్, ఎస్‌ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు సౌమ్య, యశ్వంత్, నగర గర్ల్స్ కన్వీనర్ సింధుశ్రీ, కమిటీ సభ్యులు హర్షిత పాల్గొన్నారు.

పద్యం ఆలపిస్తున్న కళాకారుడు, బహుమతులు పొందిన విద్యార్థినులు